ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 28 మే, 2024 | పేజీలు : 04

## ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు

**ప్రజాపక్షం/వెంకటాపురం (నూగూరు):** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల సందర్భంగా ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు.



# ఎన్నికల సరళిని పరిశీలించిన కలెక్టర్

### జనగామలో 76.28 శాతం పోలింగ్

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సోమవారం జనగామ జిల్లాలో ప్రశాతంగా జరిగింది. 76.28 శాతం మంది పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల సరళిని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇక గెలుపుపై కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ధీమా వ్యక్తం చేశారు. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా ఉదయం 10 గంటల వరకు 2వేల 396 మంది ఓటు వేయడంతో 10.23 శాతం నమోదైంది. మధ్యాహ్నం 12 గంటల వరకు 6లే 647 మంది ఓటు హక్కు వినియోగించుకోవడంతో 28.38 శాతం నమోదైంది. గ్రామీణ ప్రాంత ఓటర్లు ఒక్కసారిగా పెరగడంతో మద్యాహ్నం 2 గంటల వరకు 11వేల 627 మంది ఓటు హక్కు వినియోగించుకోవడంతో 49.66 శాతానికి చేరింది. 4 గంటల వరకు 16వేల 767 మంది ఓటు హక్కు వినియోగించుకోవడంతో 71.60 శాతం నమోదు కాగా ఆ తరువాత వచ్చిన ఓటర్లు అందరు పూర్తి అయ్యే వరకు 17వేల 863 మంది ఓటు హక్కు వినియోగించుకోవడంతో 76.28 శాతం పోలింగ్ జరిగింది. మొత్తం ఓటర్లు 23వేల 419 మంది కాగా 17వేల 863 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

**పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్**

జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ పోలింగ్ సరళిని క్షణం క్షణం పరిశీలించారు. జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల్లో అదనపు కలెకర్లతో కలిసి పరిశీలించారు. ఎక్కడ ఆలస్యం జరిగినా అక్కడి అధికారులకు పోన్ చేసి సమస్యను సద్దుమనిపారు. పోలింగ్ త్వరగా జరిగే విధంగా చర్యలు చేపట్టారు.

**జనగామలో ఓటు హక్కు వినియోగించుకున్న పల్లా**

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనగామలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రిస్టన్ పాఠశాలలో ఓటు వేయగా ఆయన భార్య నీలిమా ఎబివి స్కూల్‌లో ఓటు వేసింది. ఇక కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మద్దూర్ మండలంలో ఓటు వేశారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనగామ, బచ్చన్నపేట, చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దూల్మిట్ట, తరిగొప్పుల నర్మెల మండలాలను పోలింగ్ సరళిని పరిశీలించారు.

**గెలుపు నాదే : తీన్మార్ మల్లన్న**

గెలుపు నాదే అని కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ధీమా వ్యక్తం చేశారు. ఆయన సోమవారం జనగామ పట్టణంలోని ప్రిస్టన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్‌లో బూత్‌తో పాటు పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు తనను కోరుకుంటున్నారన్నారు. ఓటింగ్ తనకు అనుకూలంగా జరుగుతుందని అందుకే తాను గెలుస్తానన్నారు. తనను ఆశీర్వదించి ఓటు వేసిన పట్ట భద్రులు అందరికి ధన్యవాదాలు తెలిపారు.



# ప్రజల సురక్షిత ప్రయాణం మాబాధ్యత ..




**జిల్లా ప్రజల సురక్షిత ప్రయాణానికి రక్షణగా MY AUTO IS SAFE. కార్యక్రమానికి శ్రీకారం ఎస్పీ చెన్నూరి రూపేష్**

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** జిల్లా ప్రజల సురక్షిత ప్రయాణానికి రక్షణగా MY AUTO IS SAFE. కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. ఇందులో బాగంగా సంగారెడ్డి పటాన్చెరు వ నారాయణ ఖేడ్ ,జహిరాబాద్ సబ్ డివిజన్లలో గల సుమారు 2000 ఆటోలకు (ఆటో ముందు వెనుక డ్రైవర్ సీట్ వెనకాల ప్రయాణికులకు కనిపించే విధంగా ) స్టిక్కరింగ్ చేయడం జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి ఆటోకు కూడా ఈ స్టిక్కరింగ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రయాణికులకు ఎవరైన ఆటోలో ప్రయాణించే ముందు మొదటగా ఆ ఆటోకు మై ఆటో ఇస్ సేఫ్ అనే స్టిక్కరింగ్ ఉందా అని గమనించాలని అన్నారు. ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు ఆటో డ్రైవర్ మీతో అసభ్యంగా ప్రవర్తించిన దురుసుగా మాట్లాడిన మరేఇతర సమస్యలు ఎదుర్కొన్నా మీరు ప్రయాణిస్తున్న ఆటో డైవర్ సీట్ వెనకాల గల లేదా కోడ్‌ను స్కాన్ చేసిని వెంటనే అట్టి ఆటో డ్రైవర్‌కు సంబందించిన పూర్తి సమాచారం మీ మొబైల్ నందు కనిపిస్తుంది. ఇట్టి వివరాలను స్క్రీన్ పాట్ తీసుకొని డిస్ప్లైపైన్ కంప్లైంట్ టు పీటీం ఎమర్జెన్సీ రేట్ యువర్ ఆటో అను ఆప్షన్స్ కనిపిస్తాయి, మీకు తలెత్తిన సమస్య గురించి పైన కనిపిస్తున్న ఆప్షన్స్ ఎంచుకొని మీ వివరాలను మీ సమస్యను , స్క్రీన్ పాట్ ను ఆప్లోడ్ చేసి సెబ్మిట్ చేసినట్లయితే మీ పిర్యాదు నేరుగా సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయం నందు ఉన్న కంట్రోల్ రూంకు చేరుతుంది. కంట్రోల్ రూమ్ లో సిబ్బంది. మీ కంప్లైంట్ రీసీవ్ చేసుకున్న వెంటనే సంబందించి ఆటో వివరాలను లోకల్ పోలీసులకు తెలియపరచి మీ సమస్యకు పరిష్కారం చూపడం జరుగుతుందన్నా, ఎస్పీ మై ఆటో ఇస్ సేఫ్ స్టిక్కరింగగ్ సోస్టర్‌ను రీలీజ్ చేస్తూ ఆటో డ్రైవర్లకు అందించడం జరిగింది. ఎస్పీ స్వయంగా ఆటోలో కూర్చొని కోడ్ ను స్కాన్ చేసిన అనంతరం వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏ సంజీవరావు, సంగారెడ్డి డిఎస్పీ సత్తయ్యగౌడ్ పటాన్ చెర్వు, డిఎస్పీ రవీందర్‌రెడ్డి సంగారెడ్డి ట్రాపిక్ ఇన్స్పెక్టర్ సుమన్, పటాన్ చెర్వు ట్రాపిక్ శ్రావణ్ సంగారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ యన్. బాస్కర్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు పండించిన పంటకు మోక్షం లేదు

**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ మండల పరిధిలోని మంతూర్ కాజీపేట గ్రామాలలో రైతులు పండించిన దాన్యం కొనుగోలు విషయంలో కొనడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలకు దాన్యం తడిసి ముద్దయినప్పటికి పట్టించుకునే నాధుడు కరువయ్యాడు అకాల వర్షానికి ధాన్యం బస్సులు మొలకెత్తిపోతున్నాయి. తప్ప ధాన్యం కోసం రైతుల కోసం పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో రైతులు పండించిన ధాన్యాన్ని సక్రమంగా సరఫరా అయ్యేది ఇప్పుడు ఈ ప్రభుత్వం రైతుల పట్ల వివక్ష చూపుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యం బస్తాలు గత 20 రోజులుగా బస్తాల్లో మొలకలు వస్తున్నప్పటికీ ఇక్కడి నాయకులకు ఇంత మాత్రం చలనం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.

అదేవిధంగా రైతుల వద్ద కొనుగోలు కేంద్రాలలో బస్తాకు పది రూపాయలు తీసుకున్నప్పటికీ వారి బస్తాలను లారీలను పంపుతున్నారు. డబ్బులు ఇవ్వకపోవడంతో రైతులకు లారీలు పంపడం లేదని ఆవేదన జండారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కృష్ణవేణి వెంకటేష్, రైతులు బిక్షపతి, సంతోష్ కుమార్, కిరణ్, యాదగిరి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## జన్ను శ్రీను మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/సంగెం:** మండలంలోని కుంటపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు జున్న రాజుయాదవ్ సోదరుడు జున్న శ్రీను ఆదివారం రాత్రి ఆకస్మికంగా మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జున్న శ్రీను మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదరుస్తూ శ్రీను మృతికి గత కారణాలను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:**తెలంగాణలో నల్గొండఖమ్మంవరంగల్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు జరిగిన పోలింగ్ ముగిసింది. మండలంలో రెండు పోలింగ్ స్టేషన్లో కలిపి మొత్తం ఓట్లు 1995 ఉండగా పోలింగ్ స్టేషనో 8లో మహిళా పట్టభద్రులు 363, పురుషుల పట్టభద్రులు 661 కలిపి 1024 పట్టభద్రుల ఓటర్లు ఉండగా, 272 మహిళ పట్టభద్రులు, 487 పురుషుల పట్టభద్రులు మొత్తం కలిపి 759 పట్టభద్రులు ఓటును వినియోగించుకున్నారు. 8వ పోలింగ్ స్టేషన్లో 759, 9వ పోలింగ్ స్టేషన్లో 740 మొత్తం 1499 పట్టభద్రుల ఓట్లు నమోదు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవో రఘురామ కృష్ణ, తహశిల్దార్ విశాలాక్షి తెలిపారు. పట్టభద్రులు ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన భద్రత కల్పించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఎస్ఐ సతీష్ కుమార్ భద్రతా ఏర్పాటు చేశారు.

## బెల్టుషాపులకు వర్తించని ఎన్నికల కోడ్

**ప్రజాపక్షం/నెక్కొండః** గ్రామాల్లో యధేచ్ఛగా బెల్టుషాపుల దందా కొనసాగుతుంది. ఈ షాపులకు మద్యం సరఫరా చేసే వైన్‌షాప్ ఓనర్లు ప్రత్యేకంగా కొన్ని సమయాల్లో మాత్రమే సరుకు తీసుకెళ్ళాలంటు ఆదేశాలు జారీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మే 13వ తేదీ వరకు జాగ్రత్తగా మధ్య రాత్రి అమ్మకాలు జరిపి మే 14 తేదీ నుండి యధేచ్ఛగా మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ఎంఎల్‌సి ఎన్నికల కోడ్‌ను తుంగలో తొక్కిన గొలుసు కట్టు దుకాణదారులు, ఎన్నికల కోడ్ వారికి వర్తించదంటు బహిరంగంగానే తెలుస్తుంది. మా షాపులపై దాడులు చేసి సంబంధితశాఖ వారు కానీ పోలీసులు కానీ ఎవరు మద్యం తీసుకెళ్ళిన మరల అంత మద్యం మాకు వైన్‌షాప్ సిండికేట్ యాజమాన్యం వైన్స్ యజమానులు ఇస్తారనే ధీమాతో ఉన్న బెల్టుషాపు నిర్వాహకులు, కేసుల ఖర్చు కూడా వైన్‌షాప్ సిండికేట్ ఓనర్లు వారే భరిస్తారు. దీనితో మూడు క్వార్టర్లు, ఆరు బీర్లు బీర్లు లాగా వ్యాపారాలు ధీమాతో కొనసాగిస్తున్నారు.

# నీటి పైపు పగిలి రోడ్డు మధ్యలో గుంత

**ప్రజాపక్షం/చెన్నారావుపేటః** నిత్యం వందల సంఖ్యాలో ప్రయాణికులు ప్రయాణం చేసే రహదారి గుంతల మయం కావడంతో ప్రయాణిలు అసౌకర్యం ఏర్పాడి అనేక ఇబ్బందులు పడుతున్నారు . వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని జల్లి గ్రామం నుండి లింగగిరి క్రాస్ రోడ్డు వరకు గుంతలు ఏర్పాడటంతో నిత్యం నడిచే ఆర్‌టిసి బస్సుతో పాటు ఆటోలు బందు కావడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు . జల్లి గ్రామం నుండి ఆరు కిలో మీటర్ల మేర దూరం రోడ్లు గుంతల మాయం కావడంతో పాటు అస్థవ్యస్థ్యంగా తయారైనాయి . గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రోడ్డు మంజురైనట్లు మండలంలో జోరుగా ప్రచారం జరిగింది . కాగ మంజురైన నిధులు ఏమైనట్లు నేటి వరకు ఎందుకు పనులు ప్రారంభం కాలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇదే రహదారి వెంట జల్లి ,శంకరంతండా ,బాపునగర్ ,లింగగిరి ,సూరిపల్లి గ్రామాల మీదుగా నెక్కొండ మండలంతో పాటు గూడురు మండలలకు అనేక మంది ప్రజలు రవాణా చేస్తున్నారు . ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిద్రమత్తు వదిలి రోడ్డు మరమత్తు పనులు చేపట్టి ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగు పర్చాలని కోరుతున్నారు .


## పెద్ది వసంత ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు




**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో రెడ్ క్రాస్ సోసైటీ వైస్ ఛైర్మన్ పెద్ది వెంకటనారాయణ ఆధ్వర్యంలో పెద్ది వసంత చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సేవ కార్యక్రమాలలో భాగంగా సోమవారం మండలంలోని బొల్లోనిపల్లి గ్రామంలో ఇటీవల మృతిచెందిన నూనె కొమురయ్య కుటుంబానికి 50కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేసారు. రానున్న రోజుల్లో మండల వ్యాప్తంగా ఆర్థిక, సామాజికంగా వెనుకబడిన కుటుంబాలకు ట్రస్టు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడతామని పెద్ది వెంకట నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఊస కోయిల ప్రకాష్, బిసి సెల్ మండల అధ్యక్షులు పొన్నాల మురళి, పాల్గొన్నారు.

## పట్టభద్రునిగా ఓటు వేయడం కొత్త అనుభూతి

**ప్రజాపక్షం/హన్మకొండటౌన్:** వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా బ్యాలెట్, ప్రాధాన్యత విధానంలో జరిగిన ఈ ప్రత్యేక ఎన్నికల్లో పాల్గొనడం కొత్త అనుభూతి ఇచ్చిందని కాకతీయ యూనివర్సిటీ బీఆర్ఎస్‌వీ విద్యార్థి నాయకుడు పిన్నింటి విజయ్‌కుమార్ సింధు దంపతులు తమ అభిప్రాయాన్ని పంచుకున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు



ఓటే ప్రాణాదారమని, ప్రభుత్వాన్ని ప్రశ్నించాలన్నా.. ప్రశంసించాలన్నా తమ ఓటు ఆయుధంగా పనిచేస్తుందని, వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఒక సమర్థవంతమైన నాయకుడిని చట్టసభకు పంపేందుకు తమ ఓటు హక్కును వినియోగించుకున్నామన్నారు. ఈవీఎం పోలింగ్ ప్రక్రియలో పాల్గొని తొలిసారి ప్రక్రియలో పాల్గొంటున్న యువ పట్టభద్రులు వినూత్న అనుభూతిని పొందారని వారన్నారు.

## సజావుగాముగిసిన పట్టభద్రుల ఎంఎల్‌సి ఉపఎన్నిక



**ప్రజాపక్షం / వేలేరు :** వరంగల్,ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల ఎంఎల్‌సి ఉపఎన్నిక సోమవారం వేలేరు మండలకేంద్రంలోని జిల్లాప్రజాపరిషత్ పాఠశాలలో తహశీల్దార్ కోమి ఆద్వర్యంలో ఎసై హరిత శాంతి భద్రతల పర్యవేక్షణలో మండలంలోని వివిధగ్రామాలకు చెందిన పట్టభద్రులు మొత్తం ఓటర్లు 706 మందికిగాను 561 మంది దాదాపుగా 80 / శాతం మంది తమ ఓటు హక్కును సద్వినియోగించేసుకున్నారు ఇందులో పురుషులు 320,స్త్రీలు 241 మందిఎన్నికలలో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోగా కమ్మరిపేట వాస్తవ్యుడు మాజీమంత్రి గుండె విజయరామారావు ఓటర్లతో సమానంగా క్యూలో నిలుచుని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు ఈఎన్నికల కేంద్రాన్ని కాజిపేట ఎసిపి తిరుమల్ పరిశీలించారు కార్యక్రమంలో తహాశీల్దార్ కోమి,ఎన్నికల సిబ్బంది,రూట్‌ఆఫీసర్ ధర్మసాగర్ ఎసై రాజు,ఎసైలు హరిత,నీలోజు వెంకటేశ్వర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న దివ్యాంగులు..

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** సిద్దిపేట పట్టణంలోని దబ్బెట యాదగిరి దివ్యాంగుడు మెదడులో బ్లడ్ క్లాట్ అయ్యి ఆరోగ్య సమస్యతో భాధపడుతూ సిద్దిపేటలోని సన్‌రైస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంధర్భంగా విషయం తెలసుకున్న తోటి దివ్యాంగులు సిద్దిపేట దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తమకు తోచినంత నగదును పోగు చేసి సోమవారం ఆసుపత్రిలో భాధిత కుటుంబాన్ని పరామర్శించి యోగ క్షేమాలను అడిగి తెలసుకున్నారు.అనంతరం తమ వంతు ఆర్థిక సహయంగా 8 వేల రూపాయాల నగదును భాధిత కుటుంబానికి అందజేశారు.మనిషి శరీరంలోని అన్ని అవయవాలు బాగుండి సాటి మనిషికి ఆపద వస్తే సహయం చేయడానికి వెనకముందు ఆలోచించే సమాజంలో ఉన్న మనం ఒక దివ్యాంగుడు అనారోగ్యంతో భాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుదున్నాడని తెలుసుకున్న తోటి దివ్యాంగులు తమకు తోచినంతా ఆర్థిక సహయాన్ని జమ చేసి భాధిత కుటుంబానికి అందజేయడం చాలా సంతోషకరమని దివ్యాంగులను పటువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ దండు శంకర్,చిట్యాల సంపత్,బొంగోని శ్రీశైలం,జింక యాదగిరి,గడ్డం శ్రీనివాస్ రెడ్డి,పొడిశెట్టి నారాయణ,చందనగిరి రాజు,ఎండి యాకుబ్,నీల లక్ష్మి ,జ్యోతి,తదితరులు పాల్నొరు.

## ధర్మసాగర్ మండలంలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

**ప్రజాపక్షం/ధర్మసాగర్:** హనుమకోండ జిల్లా ధర్మసాగర్ మండలములోని 19గ్రామల్లోని ఎమ్మెల్సీ ఓటర్లు తమ ఓటు హక్కును సోమవారం ఎన్నికల అధికారులు ధర్మసాగర్ మండలకేంద్రములోని బాలికల ప్రభ్యుత్వ పాఠశాల్లో ఏర్పాటు చేసిన బూతుల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.వివిధ రాజకీయ నాయకులు ఓటర్లకు పోలింగ్ స్లిప్పులను అందించారు.ఎన్నికల అధికారులు తెలిపిన వివారల ప్రకారం ధర్మసాగర్ మండలములోని 19గ్రామల్లోని ఓటర్లు 80శాతం పోలింగ్ శాతం జరిగిందని తెలిపారు.అవాచనీయ సంఘటనలు జరగకుండా స్దానిక పోలీస్‌లు చర్యలు తీసుకున్నారు.

## పోలింగ్‌ను పరిశీలించిన సోమలక్ష్మి




**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా రంగశాయిపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమలక్ష్మి తన బృందంతో సందర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ఏవిధంగా జరుగుతున్నాయో పరిశీలించారు. ఈ సందర్శనలో వరంగల్ తూర్పు నాయకులు, 42వ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## 30,31న జరిగే శిక్షణాతరగతులను జయప్రదం చేయండి : రాజారెడ్డి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ఈ నెల 30,31న జనగామ జిల్లాలోని జఫర్‌గడ్ మండలంలో జరిగే సిపిఐ రాజకీయ శిక్షణతరగతుల్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి కోరారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో పాలకుల విధానాలు తెలుసుకోవడం కోసం ఈ శిక్షణ తరగతులు నిర్వయించడం జరుగుతుందన్నారు. మండలా వారిగా ఎంపిక చేసిన వారు తప్పక హాజరు కావాలన్నారు. జిల్లా సెంటర్ నుండి 10 మంది, జఫర్‌గడ్ 30, నర్మెట 15, తరిగొప్పుల 5, జనగామ టౌన్ 20, జనగామ రూరల్ 5, చిల్పూర్ 5, రఘునాథపల్లి 15, లింగాలఘనపూర్ 15, దేవరుప్పుల 6, బచ్చన్నపేట 5, స్టేషన్‌ఘనపూర్ నుండి 5గురు డెలిగేట్‌ను శిక్షణ తరగతులకు ఆహ్వానించడం జరిగిందన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావుతో పాటు పలువురు పాల్గొంటారన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. జఫర్‌గడ్ మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో రెండు బూత్‌లను అధికారులు ఏర్పాటుచేశారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగిన ఎన్నికల్లో యువత ఉత్సాహంతో పాల్గొన్నారు. మొత్తం ఓటర్లు 1524 మందికి 1175 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని మండలంలో 76.83 పోలింగ్ శాతం నమోదు కావడం జరిగిందని ఎన్నికల అధికారి, తహశిల్దార్ ఆంజనేయులు తెలిపారు. అదేవిధంగా జెడ్పీటీసీ బాబి శ్రీనివాస్ మండల కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాన్ని స్టేషన్‌ఘనపూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సూర్యప్రకాశ్ తనిఖీ చేశారు.

## ఊరి పొలిమేరలోనే పంపకాలు

**ప్రజాపక్షం/నెక్కొండః** సోమవారం జరిగిన వరంగల్, ఖమ్మం, నల్గొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికలలో వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో మండల కేంద్రానికి వచ్చే ప్రధాన రహదారులు ఊరి పొలి మేరల్లోనే అన్ని రాజకీయ పక్షాలు తిష్ట వేసి వచ్చే ఆటోలు, జీపులు, బస్సులు, కార్లు ఆపి అందులో ఉన్న ఓటర్లకు నజరానలు అందించారు. పట్టభద్రులు సైతం ఓటును అమ్ముకోవడం బాధాకరం విచాకరమని అభ్యుదయ వాదులు అంటున్నారు.

## మరుగుదొడ్డి గుంతలో పడి ఎద్దు మృతి



**ప్రజాపక్షం/గణపవరం:** గణపురం మండలంలోని బసవరాజు పల్లి గ్రామానికి చెందిన మిట్ట కుమార స్వామి కి చెందిన ఎద్దు సోమవారం మరుగుదొడ్డి గుంతలో పడి మృతి చెందింది. బాధితుడు కుమార స్వామి తెలిపిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన రాజు, మరుగుదొడ్డి కోసం గుంత తీశాడు. అందులో రింగులు వేయకపోవడంతో ఆ గుంత అలాగే ఉంది సోమవారం ఎద్దు అందులో పడి మృతి చెందినట్లు తెలిపాడు. ఎద్దు విలువ సుమారు 55000 వేలు ఉంటుందని తెలిపాడు.

## గెలిచేది మల్లన్నే.. ఓటు వేసిన పట్టభద్రులను ధన్యవాదాలు



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన మల్లన్నే భారీ మెజారిటీతో గెలవబోతునట్టు తెలంగాణ రాష్ట్ర విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్ జోశ్యం చెప్పారు. మల్లన్నకు పట్టభద్రులంతా తోడుగా ఉన్నారని ఆయన అన్నారు. పదేళ్ల పాలనలో కబ్జాలు, భూ దందాలు, బ్లాక్ మెయిల్ లు చేసుకుంటూ కాలం గడిపిన బీఆర్ఎస్ ప్రభుత్వం నాయకులు మల్లన్నపై బురదజల్లే ప్రయత్నం చేసినా పట్టభద్రులు మల్లన్నకు మద్దతుగా ఉన్నారని రేవంత్ రెడ్డికి మల్లన్న తోడుగా చట్ట సభల్లో బీఆర్ఎస్ పతనానికి పోరాడబోతున్నాడని త్వరలోనే బీఆర్ఎస్ భూస్థాపితం కాబోతుందని కల్వకుంట్ల కుటుంబ దోపిడీ ఎండగట్టే రోజులు వచ్చాయని అన్నారు. మల్లన్నకు ఓటు వేసిన పట్టభద్రులకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ములుగు డిఎస్పి



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** పస్రా పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోవిందరావుపేట పోలింగ్ కేంద్రాన్ని ములుగు డిఎస్పి ఎన్ రవీందర్ ఆదివారం సందర్శించారు. ములుగు డిఎస్పి ఎన్ రవీందర్ పస్రా సిఐ వి శంకర్, ఎస్ఐ కమలాకర్‌తో కలిసి ఎంఎల్సి ఎన్నికల నేపథ్యంలో మండలంలోని గోవిందరావుపేట పోలింగ్ కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ క్రమంలో పోలింగ్ సెంటర్‌లో ఎన్నికలు జరుగుతున్న తీరును ఎస్ఐని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఎన్నికలు సజావుగా జరగడానికి సిఐకి, ఎస్ఐకి తగు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా పోలింగ్ సెంటర్ పరిసరాల్లో 144 సెక్షన్ విధించినట్లు డిఎస్పి తెలిపారు. అంతేకాకుండా పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పోలీస్‌శాఖ ఏర్పాటు చేసిందన్నారు.

## మండలంలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలంలో పట్టభద్రుల నల్గొండ ఖమ్మం వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు ఎలాంటి అవంచనియా సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. మండలంలో పట్టభద్రులు మొత్తం ఓటరులు 1232 మంది ఉన్నారు. మండలంలో 2 పోలింగ్ బూతులు 1 మంగపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2వది రాజుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఎన్నికలు నిర్వహించగా 890 మంది పట్టభద్రులు ఓటును వినియోగించారు. పోలింగ్ బూత్ 1లో 906ఓట్లకు 641 మంది పోలింగ్ బూత్ 2లో 326 ఓట్లకు 249 పట్టభద్రులు ఓటుని వినియోగించారు. ఉదయం 8గం ల నుండి సాయకాలం 4 గంటల వరకు పట్టభద్రులు ఉత్సహంగా వచ్చి ఓటును వినియోగించుకొన్నారు. పోలీస్ శాఖ అవలంభించిన తిరుని చూసి పట్టభద్రులు హర్షం వ్యక్తం చేశారు.

## తీన్మార్ మల్లన్న గెలవడం ఖాయం



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ నుండి ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న అధిక మెజారిటీతో గెలవడం ఖాయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం లోని వరంగల్‌ఖమ్మంనల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నిక పోలింగ్ జరగగా, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నియోజక వర్గంలోని పలు పోలింగ్ స్టేషన్ల వద్దకు వెళ్లి అక్కడ పోలింగ్ స్టేషన్లలో జరుగుతున్న ఓటింగ్ సరళిని కాంగ్రెస్ నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలకు సహకరించి పనిచేసిన కార్యకర్తలకు, నాయకులకు ఓటు వేసిన పట్టభద్రులకు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన డిసిసిబి చైర్మన్



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా సోమవారం వర్ధన్నపేట లోని 142, 143 పోలింగ్ కేంద్రములో పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం, బ్లాక్ అధ్యక్షుడు ఆబిడి రాజి రెడ్డి, మున్సిపాలిటీ చైర్ పర్సన్ అంగీత్ అరుణ, కౌన్సిలరులు సమ్మెట సుధీర్, తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ, టౌన్ ప్రెసిడెంట్ మైన సురేష్, సీనియర్ నాయకులు ఎండీ అఫ్సర్, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న, డీసీసీ ఉపాధ్యక్షులు గుజ్జ రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కమ్మగోని సుధాకర్, సీనియర్ నాయకులు నాంపెల్లి రవీందర్, మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండీ అక్బర్, సీనియర్ నాయకులు తాల్లపెల్లి యాదగిరి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లె పాక సమ్మయ్య, పులి శ్రీనివాస్, ఆరేళ్లి ప్రభాకర్, పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపుఖాయం



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, లింగాలఘణపురం జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం జరిగిన నల్గొండ, వరంగల్, ఖమ్మం ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో ప్రశాంతంగా పోలింగ్ జరుగుతున్న క్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, లింగాలఘణపురం జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి విచ్చేసి తన ఓటు హక్కును ఆయన వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా గుడి వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, పవిత్రమైనది కనుక పట్టభద్రులు ఎంతో విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఏది ఏమైన పుటికీ పట్టభద్రుల మొదటి ప్రాముఖ్యత ఓటు తీన్మార్ మల్లన్నకే దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వైభవోపేతంగా మొదలైన బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** అందోలు గ్రామంలోని చారిత్రాత్మక శ్రీ భూనీళా సమేత రంగనాథ స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి 32 ఏళ్లుగా పూజలకు దూరంగా ఉన్న శ్రీకృష్ణుడు, రుక్మిణి, సత్యభామ, అళ్వార్ ఉత్సవ విగ్రహలకు పూజరాలు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన మంత్రికి ఆలయ కమిటీ వేద బ్రాహ్మణులు పూర్ణకుంభంతో స్వాగతం పలికింది. అందోలు రంగనాథ ఆలయానికి చెందిన విగ్రహాలు 32 ఏళ్లుగా నాచారంలోని లక్ష్మి నరిసింహస్వామి దేవాలయం ఆదీనంలో ఉండగా మంత్రి ప్రమేయంతో తిరిగి ఆలయానికి అప్పగించిన సంగతి తెలిసిందే. అభిషేకం అనంతరం దేవాలయం ఆవరణలో నీటి గుండం రథశాల నిర్మాణానిక అనువైన స్థలాన్ని మంత్రి పరిశీలించిన వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. 200 ఏళ్ల తర్వాత జరగబోయే రథోత్సవానికి సిద్ధం అవుతున్న రథం పనులను మంత్రి స్వయంగా పరిశీలించారు. ఆలయంలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు ఈ నెల 31 జరుగుతాయని తాను ప్రతి కార్యక్రమంలో పాల్గొంటానని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మల్లయ్య కౌన్సిలర్ సురేందర్ గౌడ్, హరికృష్ణ గౌడ్, కే నాగరాజు, చందర్, దుర్గేష్, ఆలయ పూజారి శ్యాంపంతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీరామ నామ స్మరణతో హనుమాన్ భక్తుల నగర సంకీర్తన



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి భక్తులు శ్రీరామ నామస్మరణతో నగర సంకీర్తన నిర్వహించారు. సోమవారం వీరాంజనేయ స్వామి దేవాలయంలో ట్రాక్టర్లో హనుమాన్ ఉత్సవ విగ్రహం ఏర్పాటుచేసి బయలేరి గ్రామవీధులలో ఆంజనేయ స్వామి భక్తులు భక్తిశ్రద్ధలతో, రామభజనతో నగర సంకీర్తన చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయస్వామి భక్తులు బోయిని రాంబాబు, తూడి వెంకటేష్, ప్యాట నరేష్, బోయిని సంపత్, కాసోజు సత్యం, భాస్కర్, ఉమేష్, సంతోష్, రాజు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతం



**ప్రజాపక్షం/పాలకుర్తి:** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికలు మండల కేంద్రంలో ప్రశాంతంగా జరిగాయి. సోమవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలలో పట్టభద్రులు భారీ సంఖ్యలో హాజరై తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.మండలంలో 75శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. పోలింగ్ కేంద్రాలను ఆర్డీవో వెంకన్న, వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్యలు సందర్శించి పరిశీలించారు.

### తరిగొప్పులలో



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** వరంగల్‌ఖమ్మంనల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రంలోని బాలుర పాఠశాలలో పట్టభద్రులు తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకున్నారు. మండల వ్యాప్తంగా 558 పట్టభద్రులు ఉండగా 444 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల వ్యాప్తంగా 79 శాతం పోలింగ్ నమోదైందని తహశీల్దార్ కిష్టయ్య తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

### వర్ధన్నపేటలో



**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** వరంగల్ ఖమ్మం నల్లగొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా వర్ధన్నపేట లో నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఓటు వేయడానికి పట్టా బద్రులు భారీగా తరలివచ్చారు. వర్ధన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన 142, 143 పోలింగ్ బూత్ లలో ఉదయం 8 గంటల నుంచే ఓటర్లు క్యూ కట్టారు. చంటి పిల్లలతో సహా వచ్చి మరీ ఓటు హక్కు విని యోగించుకున్నారు. 142 పోలింగ్ బూత్ లో 952 ఓట్లకు గాను 747 (78.46 ) ఓట్లు పోల్ కాగా, 143 పోలింగ్ బూత్ లో 826 ఓట్లకు గాను 635 ఓట్లు (76.87) పోలయ్యాయి. ఎన్నికల సరళిని పరిశీలించిన మల్లన్న కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న వర్ధన్నపేటలో ని పోలింగ్ బూత్ లను సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు.

## ఓటింగ్ సరళిని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో భూపాలపల్లి నియోజకవర్గంలోని గోరికొత్తపల్లి, రేగొండ, భూపాలపల్లి, చిట్యాల, మండలంలో పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్ళి పోలింగ్ సరళిని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పరిశీలించారు. వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, యువ నాయకుడు గండ్ర గౌతం రెడ్డి తదితరులు ఉన్నారు.

# బయో ప్రైవేట్ లిమిటెడ్ ఫార్మా కంపెనీపై చర్యలు తీసుకోండి...



ప్రజాపక్షం/శివ్వంపేట : మండలంలోని ఉసిరికపల్లి గ్రామం లోని సర్వే నెంబర్ 273, 274లలో ఇటీవలే నూతనంగా నిర్మిస్తున్న ఫర్మాక్ బయో ప్రైవేట్ లిమిటెడ్ ఫార్మా కంపెనీకి ఎలాంటి అనుమతులు లేవని, అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్న పార్మా కంపెనీపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అశోక్ సాదుల డిమాండ్ చేశారు. సోమవారం మండల తహసీల్దార్ శ్రీనివాస చారి, ఎంపీడీఓ నాగేశ్వర్, ఎస్ఐ మహిపాల్ రెడ్డి, ఎంపీఓ తిరుపతి రెడ్డికి పార్మా కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం కూడ ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా అశోక్ సాదుల మాట్లాడుతూ నూతనంగా నిర్మాణం చేపట్టిన కెమికల్ కంపెనీకి గ్రామపంచాయతీ నుండి గాని హెచ్ఎండిఏ నుండి గాని ఏఇతర శాఖల నుండి సరైన అనుమతులు లేకుండానే అక్రమంగా నిర్మించడం జరుగుతుంద న్నారు కెమికల్ కంపెనీ ఉసిరికపల్లి గ్రామంలో నిర్మించడం వల్ల దాని నుండి వెలువడే కలుషితమైన గాలి, నీరు, పర్యావరణం కాలుష్యం ఏర్పడి గ్రామంలోని ప్రజలు, పశువులు అనారోగ్యం పాలయ్యే అవకాశాలున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉసిరికపల్లి గ్రామంతో పాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాలు,పంట పొలాలు కూడ పూర్తిగా దెబ్బతింటా యని ఆయన అన్నారు. అక్రమంగా నిర్మిస్తున్న కాలుష్యకర కెమికల్ కంపెనీపై అధికారులు వెంటనే చర్యలు చేపట్టి, కంపెనీని నిర్మాణాలను నిలుపుదల చేయించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఎంఎల్‌సి ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు



ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి: సోమవారం జరుగుతున్న ఎంఎల్‌సి ఎన్నికలకు ములుగు జిల్లా ఎస్‌పి డాక్టర్ శబరీష్ ఐపిఎస్ భారీ భద్రతను సమీకరించారు. ములుగు జిల్లాలో గల 9 మండలాలలో ఈ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పలు మండలాల పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పి సందర్శించారు. జిల్లాలో మొత్తం 17 పోలింగ్ కేంద్రాలు ఉండగా 13 అతి సమస్యాత్మక మైన కేంద్రాలు ఉండగా 1మావోయిస్టు ప్రభావిత కేంద్రంగా పోలింగ్ జరుగుతున్నవి. 300 మంది స్టాటిక్ బందోబస్తుతో పాటు రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ (సబ్...ఇన్స్పెక్టర్ ర్యాంక్ ఆఫీసర్ నేతృత్వంలో), స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్(ఇన్స్పెక్టర్ ర్యాంక్ ఆఫీసర్ నేతృత్వంలో), క్విక్ రెస్పాన్స్ టీమ్‌లు ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు హాజరయ్యేందుకు మోహరించబడ్డాయని ఎస్పి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను సమర్థవంతంగా అమలు పరుస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి పోలీస్‌స్టేషన్‌లో హిస్టరీ షీటర్లు, రౌడీషీటర్లు, ఎన్నికలకు సంబంధించిన సమస్యాత్మక వ్యక్తులకు బైండోవర్ చేశామన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల సరిహద్దుల వెంబడి స్పెషల్ పార్టీ పోలీస్ బలగాలు నిర్వహిస్తున్నారని ఎన్నికలను సమర్థవంతంగా నిష్పక్షపాతంగా జరుగుతున్నవని తెలిపారు.

## విద్యుత్ తీగల కింద ఉన్న చెట్లను తొలగించాలని ధర్నా



ప్రజాపక్షం/సిద్దిపేటప్రతినిధి : సిద్దిపేట పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తున్న చెట్లను తొలగించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సోమవారం మున్సిపల్ కౌన్సిలర్లు సాకి బాల్‌లక్ష్మి ఆనంద్, ముత్యాల శ్రీదేవిబుచ్చిరెడ్డి, రియాజోద్దీన్, కొత్తపల్లి రాధ వేణుగోపాల్ ఆధ్వర్యంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. విద్యుత్ వైర్ల కింద చెట్లను తొలగించాలని నినాదాలు చేశారు. ఈసందర్భంగా మున్సిపల్ కౌన్సిలరు మాట్లాడుతూ విద్యుత్ వైర్ల చెట్లతో తరుచు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. గాలి, దుమారం వల్ల చెట్ల కొమ్మలు తెగిపడుతుండటంతో తరుచు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. ప్రజల శ్వాసకోశ వ్యాధులకు కారణమవుతున్న కోనోకార్పస్ చెట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. పెద్ద షాపింగ్ మాల్స్ ముందు చెట్లను తొలగించి, చిన్నా వ్యాపారుల షాపులు కనబడకుండ కనీసం ట్రిమ్మింగ్ చేయకుండ ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అడ్డగట్ల శేఖర్. కాంగ్రెస్ నాయకులు అంజిరెడ్డి, కెమ్మసారం రాజేశ్, స్వరూప, తాండ్ర నవీన్, బత్తుల పర్శరాములు, సాకి మల్లేశం, సాకి రఘు, జువ్వన్న ప్రసాద్, సలీం, ముస్తాక్, అర్షద్, సోహెబ్, హబీబ్, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు సైకిల్ యాత్ర



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: వాతావరణం కాలుష్యమయం అవుతున్న నేటి తరుణంలో ఓ యువకుడు పర్యావరణ అవశ్యకతను దేశ వ్యాప్తంగా తెలపడానికి సైకిల్ యాత్రకు పూనుకున్నాడు. నేడు యువత మత్తు పదార్థాలకు బానిసలై సమాజానికి బరువుగా మారిన పరిస్థితుల్లో పర్యావరణంపై వున్న ప్రేమతో ఈ యువకుడు సైకిల్ యాత్ర చేపట్టడం పలువురికి స్ఫూర్తిదాయకం కానుంది. పూర్తి వివరాల్లోకి వెళితే సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన శివకోటి ప్రజల్లో పర్యావరణ అవశ్యకత స్ఫూర్తిని నింపేందుకు సోమవారం తన స్వగ్రామం నుండి సైకిల్ యాత్రను ప్రారంభించారు. . ఈ క్రమంలో నేటి యువత అనేక వ్యసనాలకు గురవుతున్న సందర్భంలో అలాంటి వారిలో స్ఫూర్తి నింపాలన్నా తపనతో పర్యావరణ అవశ్యకతపై ప్రజలను చైతన్యం చేసేందుకు తాను దేశవ్యాప్తంగా సైకిల్ యాత్రను చేపట్టినట్లు శివకోటి తెలిపారు. సేవ్ వాటర్...సేవ్ ట్రీ.. సేవ్ ఎర్త్ నినాదంతో సైకిల్ యాత్రకు బయలు దేరిన శివకోటికి స్నేహితులు, గ్రామస్థులు అభినందిస్తూ యాత్రకు స్వగతం పలికారు.

## ప్రశాంతంగా పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలు

ప్రజాపక్షం/నెక్కొండ: సోమవారం ఖమ్మం, వరంగల్, నల్గొండ మూడు జిల్లాల ఎంఎల్‌సి ఉప ఎన్నికలు జరగగా అందులో భాగంగా నెక్కొండ మండలంలో హైస్కూల్ ఆవరణలో ఎన్నికల అధికారులు రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 144, 145 నంబర్లు గల పోలింగ్ బూత్‌లలో 2146 ఓట్లు ఉండగా ఇందులో 144 పోలింగ్ బూత్‌లో 733 మంది పురుషులు 350 మంది స్త్రీలు మొత్తం 1128 మంది ఓటర్లు ఉండగా ఓటింగ్ సమయం ముగిసే సరికి 144 బూత్‌లో 829 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికలను ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్, తహసీల్దారు రాజకుమార్, ఎస్ఐ మహేందర్‌ల పర్యవేక్షణలో ప్రశాంతంగా వారి వారి సిబ్బందితో నిర్వహించారు.

## ఎమ్మెల్సీ బై ఎలక్షన్ ప్రశాంతం...



ప్రజాపక్షం/మద్దూరు/ధూళ్మిట్ట : వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా సోమవారం మద్దూరు, ధూళ్మిట్ట మండలాలలోని పోలింగ్ కేంద్రాలలో ఎమ్మెల్సీ బై ఎలక్షన్ ప్రశాంతంగా ముగిసింది. ధూళ్మిట్ట మండలంలో 511 ఓటర్లకు గాను 408 మంది పట్ట భద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, మద్దూరులో 935 మంది ఓటర్లుకు 733 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎసిపి సతీష్, చేర్యాల సిఐ శ్రీను, ఎస్సై ఇన్స్పెక్టర్ కిరణ్, పాల్గొన్నారు. ధూళ్మిట్ట మండల కేంద్రంలో పోలింగ్ బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్‌లు పట్టభద్రులు, మీడియా ప్రతినిధుల పట్ల దురుసుగా ప్రవర్తించడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల తీరుపై పలువురు అసహనం వ్యక్తం చేశారు.

## గీతకార్పోరేషన్‌కు చైర్మన్‌ను వెంటనే నియమించాలి



ప్రజాపక్షం/నర్సంపేట: గీత కార్పోరేషన్‌కు చైర్మన్‌ను వెంటనే నియమించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. నర్సంపేట మండలంలోని లక్నేపల్లి గ్రామానికి చెందిన కత్తి విక్రమ్ అనే గీతకార్మికుడు తాటిచెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు కిందపడిపోవడంతో గాయాలయ్యాయి. సోమవారం విక్రమ్‌ను మోకుదెబ్బ నాయకులు పరామర్శించారు. గత ఆరు నెలలుగా గాయపడిన, చనిపోయిన గీతకార్మికులకు పెండింగ్ ఎక్స్‌గ్రేషియా, హాస్పటల్ ఖర్చులు చెల్లించడంలేదని, తక్షణమే చెల్లించాలన్నారు. ఈకార్యక్రమంలో వెంకటేశ్వర్లు, సురేశ్,అశోక్, పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



ప్రజాపక్షం/వాజేడు: వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ములుగు డిఎంహెచ్ఓ ఆలేం అప్పయ్య అన్నారు. వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం తనిఖీ చేసి ఏదైనా సందర్భాల్లో కరెంట్ పోయినప్పుడు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే రెండు ఇంవేటర్లను పరిశీలించారు. కాన్పుల, బాలింతలకు గదిలో ఉపయోగపడే ఇన్వర్టర్ పాడైపోయిందని తెలపడంతో రిపేర్ అయినట్లయితే ఆఫీస్‌కు లెటర్ పెట్టమని మెడికల్ ఆఫీసర్‌కు చూపించారు. జిల్లా వ్యాప్తంగా పవర్ బ్యాంక్ ఎలా పనిచేస్తున్నాయని మెడికల్ ఆఫీసర్ ద్వారా సమాచారం తెప్పించుకొని తదుపరి చర్యల కోసం కలెక్టర్‌కు తెలియజేస్తామన్నారు. అనంతరం ఓపి రిజిస్టర్లు ఇతర ప్రోగ్రాంలో రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేందర్, జూనియర్ అసిస్టెంట్ సుధాకర్, ఫార్మసిస్ట్, స్టాఫ్‌నర్స్, ఉన్నారు.

## నర్సరీ పల్లె ప్రకృతి వనాలను సందర్శించిన డిపిఓ



ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండల కేంద్రంగా సోమవారం రోజున డిపిఓ మెదక్ యాదయ్య గ్రామ పంచాయతీ అసెట్స్ వెరిఫికేషన్ లో భాగంగా పంచాయతీ కార్యదర్శి నర్సింలు తో కలిసి నిజాంపేట్ గ్రామంలో హరితహారం నర్సరీ, పల్లె ప్రకృతి వనం, తెలంగాణా క్రీడా ప్రాంగణం, వైకుంఠధామం, సెగ్రిగేషన్ షెడ్ గ్రామ పంచాయతీ రికార్డ్ లను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నర్సింలు తోపాటు గ్రామ పరిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## డా.వేల్పుల శంకర్‌కు నంది పురస్కారం



ప్రజాపక్షం/కొహెడ: సిద్దిపేట జిల్లా కొహెడ మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త డా.వేల్పుల శంకర్, మెగా ఎంటర్ప్రైజెస్ వారి నంది పురస్కారాలు మహోత్సవంలో డైరెక్టర్ శిరీషరెడ్డి ఆధ్వర్యంలో నంది అవార్డు పొందడం జరిగింది. శంకర్ చేసిన సేవలకు గాను కరోనా సమయంలో తన ద్విచక్ర వాహనంపై ఫ్లెక్సీలు రికార్డింగ్‌తో ప్రజలను, స్కూల్ పిల్లలకు మాస్కులు సానిటైజర్ అందించి కరోనా వ్యాధి నుండి ప్రజలు ఎలా రక్షించుకోవాలో తెలపినందుకు గాను ఈ అవార్డు అందించారన్నారు.ఈ కార్యక్రమంలో విశాల శ్రావణ్ రెడ్డి, శిశు సంక్షేమ శాఖ నెంబర్ నటుడు రవి శివతేజ, అను ప్రసాద్, భాస్కర్, కిరణ్, మధు, బాబు,సీరియల్ నటుడు రుద్ర, శ్రీనివాస్, జహీరాబాద్ మాతాజీ ముంతాజ్, సీరియల్ నటి శశి, సీరియల్ నటుడు ప్రణయ్ కుమార్, మ్యూజిక్ డైరెక్టర్ కొండారెడిపాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



ప్రజాపక్షం/అల్లాదుర్గం: నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ తెలిపారు. అల్లాదుర్గం సబ్ డివిజన్ పరిధిలోని పెద్ద శంకరంపేట్. రేగోడు పాటు అల్లాదుర్గం మండలాల విత్తన డీలర్ లకు నకిలీ విత్తనాలపై సోమవారం మండల పరిధిలోని ముస్లాపూర్ రైతు వేదికలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్ లు తమ దుకాణాల ముందు ధరల పట్టిక ఉంచాలని, నకిలీ విత్తనాలు అమ్ముతే చర్యలు ఉంటాయని, ఎమ్మార్పీ ధరలకే విత్తనాలు రైతులకు విక్రయించాలన్నారు. షాపుల్లో లైసెన్సులు కనపడే విధంగా ఉంచాలని, ఎప్పటికప్పుడు నిలువలు రిజిస్టర్లు లో పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు, రాంప్రసాద్, అల్లాదుర్గం వ్యవసాయ అధికారి రాజేష్, రేగోడు వ్యవసాయ అధికారి జావిద్ పాల్గొన్నారు.